కుటుంబ నియంత్రణ పాటించాలి : డీఎంహెచ్‌వో

ములుగురూరల్, జూలై 11 : కుటుంబ నియత్రణ పద్ధతులు పాటించాలని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య సూచించారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం నుంచి డీఎంహెచ్‌వో కార్యాలయం దాకా అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ముందుగా జనాభాను అరికట్టాలని మాల్తస్ శాస్త్రవేత్త ఈ సిద్ధాంతాన్ని రూపొందించారన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించడంతో పాటు తాత్కాళిక పద్ధతులను అనుసరించాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ మాట్లాడుతూ కుటుంబనియంత్రణ స్త్రీలను కాకాకుండా పురుషులను ప్రోత్సహించాలన్నారు. వైద్యుడు శ్రీకాంత్, పవన్‌కుమార్, సంపత్ పాల్గొన్నారు.

శ్రావణపల్లి బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలి

భూపాలపల్లి రూరల్, జూలై 11: రాష్ట్రంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలం వేయడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జీఎం కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరాయి. రాజ్‌కుమార్, మాతంగి రామచందర్, గురిజెపల్లి సుధాకర్‌రెడ్డి దీక్షా శిబిరలో కూర్చున్న కార్మికులకు దండలు వేసి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను కార్పొరేట్ కంపెనీలకు వేలం వేయకుండా శ్రావణపల్లి బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసీ-2, ఏరియా దవాఖాన ఫిట్ కమిటీ నాయకులు సికిందర్ సింగ్, తాళ్ల పోశం, రాయ నర్సు, క్యాథరాజు సతీశ్, కార్మికులు పాల్గొన్నారు.

సమయస్ఫూర్తితో వ్యవహరించాలి

మంగపేట, జూలై 11 : విపత్తులు ఎదురైనప్పుడు అధైర్యపడకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని ఎన్‌డీఆర్ (నేషనల్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) ఇన్‌స్పెక్టర్ భూ పేంద్రకుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం విపత్తులు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై విద్యార్థులు, స్థానికులకు అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు, వరదలు ఏర్పడినప్పుడు, పిడుగుపాటు, భూ కంపాలు సంభవించినప్పుడు, వంట గ్యాస్ లీకేజీలు, పేలుడు వంటివి జరిగినప్పుడు, విషపురుగుల కాటుకు గురైనప్పుడు, ఫైర్ ఇంజిన్, ఇతర సహాయక బృందాలు గ్రామానికి చేరుకునే లోపు, బాధితులను దవాఖానకు తరలించేలోగా, ప్రాథమికంగా ఎలా స్పందించి, ఏయే జాగ్రత్తలు పాటించాలో వివరించారు. ప్రిన్సిపాల్ వెంకటయ్య, తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యురాలిగా మౌనిక

మౌనికను సన్మానిస్తున్న అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

కాటారం, జూలై 11 : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలో అత్యధికంగా సాధారణ ప్రసవాలు చేసిన కాటారం పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనికను ఉత్తమ వైద్యురాలిగా ప్రకటించారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆమెను శాలువాతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ హరీశ్ రెడ్డి, డీఎంహెచ్‌వో మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో కొమురయ్య, వైద్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రక్తదానం..


రక్తదానం చేస్తున్న సుధీర్‌యాదవ్

ములుగురూరల్, జూలై 11 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండ్రకోట సుధీర్‌యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్ శిబిరాన్ని ప్రారంభించగా, సుధీర్‌తో పాటు పలువురు రక్తదానం చేశారు. సుధీర్ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం స్వచ్ఛంద సంస్థల ద్వారా పల్లా పాటు పడుతున్నారన్నారు. రక్తదాన శిబిరానికి హాజరైన వారికి ధన్యవాదాలు తెలిపారు.

గిరిజన ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలి

ఏటూరునాగారం, జూలై 11: గిరిజన ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్‌ను విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోదెం సమ్మయ్య కోరారు. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు గురువారం ఆకులవారి ఘనపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ పాఠశాలలో భాషా పండితులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయ పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌గా అప్‌గ్రేడ్ చేసి, బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రెండు నెలలుగా జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, వారిని రెన్యువల్ చేసి వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. జిల్లా కార్యదర్శి చెంచయ్య, స్వరూప, ఏటూరునాగారం మండలాధ్యక్షుడు పత్రి కిరణ్, కోశాధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & ADDRESS

★I, MATTA SRUJANA REDDY, W/o. MATTA KARTHEEK REDDY, R/o. H.No. 5-10-31, Kishanpura, Hanumakonda Dist., T.S., Have Changed My Name & Address as MATTA SRUJANA, W/o. MATTA KARTHEEK REDDY, R/o. H.No. 6-2-41, Kakaji Colony, Hanumakonda Dist., T.S.,
NTW-7704

VEHICLES FOR SALE

★TS03UB-5476 Akunuri Ashok TATA BOLT-P 2016, Auction Date: 13-07-2024, Venue:-Shriram Automall India Ltd., Warangal. Cont : Shriram Transport Finance Co. Ltd., H.No :4-316,4-317, 4-318, Ground Floor, Parkal, Warangal. Cell : 9704123166, 9989766426.
NTW-14482

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విలువలతో కూడిన విద్య అందించాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ
- భూపాలపల్లి ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జూలై 11 : విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో చింత, ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ వంటి మొక్కలు నాటించాలని సూచించారు. 9వ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ టీవీ ద్వారా విద్యార్థులు పాఠాలు వినేందుకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని 10 పాఠశాలలో హెచ్‌డీఎఫ్‌సీ, సీఎస్ఆర్ నిధులతో పది టీవీలు ఏర్పాటు చేశామని, వాటి ద్వారా విద్యాబోధన జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టిన పనులు ప్రారంభించి మూడు నెలలైనా ఎందుకు పూర్తి చేయలేకపోయారని, తక్షణమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, వారంలో మూడు రోజులు కోడిగుడ్లు ఇవ్వాలన్నారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయించాలని కమిషనర్‌ను ఆదేశించారు. డీఈవో రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్న కాళేశ్వరం పనుల్లో వేగం పెంచాలి

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచి రైతులకు అందుబాటులోకి తేవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో చిన్న కాళేశ్వరం పనుల పురోగతిపై ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ, మేఘా కంపనీ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెంచాలని, వీరపూర్ చెరువు, మందిరం చెరువు ఆయకట్టు సర్వే పనులను ఆదివారం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. బీరసాగర్ పంపు హౌస్‌లో పంపుల మరమ్మత్తులకు కావాల్సిన పరికరాలు తెప్పించి పనులు పూర్తి చేసి, ఈనెల చివరి నాటికి నీటిని ఎత్తి పోసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంప్‌హౌస్ ముంపునకు గురికాకుండా చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి నుంచి అప్రోచ్ కెనాల్ ద్వారా నీరు రావడానికి, ఇసుక తొలగింపునకు మైనింగ్ అధికారులను ఆదేశించామని, బీరసాగర్ పంప్‌హౌస్ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి అయ్యాయన్నారు. గారెపల్లి పంప్ హౌస్ వద్ద నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్‌కు కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్స్, మెటీరియల్ తెప్పించి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రెండు పంప్‌హౌస్‌ల అప్రోచ్ కెనాళ్లు, ప్రధాన కాల్వలు పూర్తిచేయాలని, మల్హార్ మండలం రుద్రారం చెరువు కట్ట పనులు, గారెపల్లి పంప్‌హౌస్ నుంచి ఆదివారంపేట చెరువు వరకు పైపులైన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సీజన్‌లో మొదటి విడుత పనులు పూర్తి చేసి పంటలకు నీరందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్, ఆర్డీవో మంగీలాల్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, మహదేవపూర్, కాటారం తహసీల్దార్లు పాల్గొన్నారు.

మేడారం అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు

- పలు శాఖల అధికారులతో సమావేశం
- కలెక్టర్ దివాకర టీఎస్

గద్దెల వద్ద అభివృద్ధి వివరాలు ఈవో ద్వారా తెలుసుకుంటున్న కలెక్టర్

తాడ్వాయి, జూలై 11 : మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సమయంలోనే కాకుండా నిత్యం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ టీఎస్ దివాకర వివరించారు. మేడారంలోని ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్‌తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మేడారం, గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేసేందుకు తయారు చేసిన ప్రణాళికను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం అమ్మవార్ల దర్శనానికి భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నందున గద్దెల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం గద్దెల ప్రాంగణంలోని పరిసరాలను పరిశీలించారు. చిలకలగుట్ట, జంపన్నవాగు, ఆదివాసి మ్యూజియంను, దేవాదాయశాఖకు రెడ్డిగుడెం సమీపంలో కేటాయించిన 28 ఎకరాల భూమిని పరిశీలించారు. హద్దులను ఏర్పాటు చేసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, మేడారం ఈవో రాజేంద్రం, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులతో పాటు తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో సుమనవాణి పాలన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్ సందర్శన..

మండలంలోని నార్లాపురం అవెన్యూ ప్లాంటేషన్‌ను గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. పెంచుతున్న మొక్కల వివరాలను తెలుసుకున్నారు. మొక్కలను సంరక్షించాలని సిబ్బంది సూచించారు.

జీపీ రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

మహదేవపూర్, జూలై 11 : జీపీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు కార్యదర్శి దామోదర్‌రెడ్డిని ఆదేశించారు. గురువారం ఆయన మండలంలోని బెగ్లూర్ జీపీ రికార్డులు, రిజిష్టర్లను తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని సూచించారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

మహదేవపూర్, జూలై 11 : మండలంలోని ప్రధాన రహదారిపై రెండు ద్విచ క్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి చిన్న మల్ల య్య బైక్‌పై మండలకేంద్రంలో ప్రధాన రహదారి గుండా వెళ్తుండగా కాటారానికి చెందిన ఆతుకూరి పోచయ్య బైక్‌తో ఎదురుదుగా రావడంతో అదపు తప్పి ఢీకొన్నాడు. ఈ ఘటనలో కుమ్మరి మల్లయ్యకు కాలికి తీవ్రంగా, పోచయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వారిని స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం మల్లయ్యను భూపాలపల్లి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు.

విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

భూపాలపల్లి సీనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి

మాట్లాడుతున్న జడ్జి జయరాంరెడ్డి

భూపాలపల్లి రూరల్, జూలై 11 : విద్య నేర్చుకోవడంతో పాటు చక్కని క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించగా జడ్జీ హాజరై మాట్లాడారు. విద్యార్థులు సోదర భావం, స్నేహపూర్వక వాతావరణంలో చదువులు కొనసాగించాలన్నారు. ఒకరిని ఒకరు ర్యాగింగ్ చేసుకొని బాధపెడితే అది సంస్కారం కాదన్నారు. విద్యార్థులు డ్రగ్స్ అలవాటు చేసుకోవద్దని, మైనర్లు వాహనాలు నడుపొద్దని సూచించారు. ఎవరికి ఆపద వచ్చినా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జీ ప్రియాంక, న్యాయవాది మచ్చ వసంత, అధ్యాపకులు పాల్గొన్నారు.

బిల్టుకు మూడున్నర ఎకరాలే ఇచ్చిన ..

అధికారులతో రైతు శివయ్య

అధికారుతో మాట్లాడుతున్న రైతు

మంగపేట, జూలై 11 : కమలాపురం బిల్టు ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఇన్‌టేక్‌వెల్ సమీపంలో తాను కేవలం మూడున్నర ఎకరాలు మాత్రమే ఇచ్చానని రైతు ఆళ్ల శివయ్య తెలిపారు. గురువారం ఇన్‌టేక్‌వెల్ వద్ద అధికారులు ఐదున్నర ఎకరాల్లో సర్వే చేస్తుండగా అక్కడి వచ్చాడు. తన సమస్యను తహసీల్దార్ వీరస్వామి, ఎస్సై టీవీఆర్ సూరికి వివరించాడు. ఫ్యాక్టరీ నిర్మిం చే సమయంలో ఇన్‌టేక్‌వెల్ వద్ద తనకున్న భూమిలో నుంచి మూడున్నర ఎకరాలు ఇచ్చానని తెలిపారు. అప్పట్లో తన కుటుంబానికి ఉద్యోగావకాశం కల్పిస్తామన్న యాజమాన్యం ఎలాంటి ఉద్యోగం ఇవ్వలేదన్నారు. ఇప్పుడు నిర్మించబోయే పరిశ్రమలోనైనా ఉద్యోగావకశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఇన్‌టేక్‌వెల్ సమీపంలో ఉన్న భూములకు సంబంధించిన పత్రాలు తమ దృష్టికి తీసుకొస్తే పరిశీలించి న్యాయం చేస్తామన్నారు.

సొంత ఖర్చులతో డ్రైనేజీ నిర్మాణం

డ్రైనేజీ నిర్మాణం చేయిస్తున్న మాజీ ఉపసర్పంచ్

కాటారం, జూలై 11 : డ్రైనేజీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కాటారం మాజీ ఉప సర్పంచ్ తన సొంత నిధులతో పనులకు శ్రీకారం చుట్టారు. మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ కాటారంలోని ముఖ్య కూడలిలోని పోడేటి వారి ఇండ్ల సముదాయం వద్ద నీరు నిలుస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తన సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. తనకు పదవులు శాశ్వతం కాదని, ప్రజా సేవే కర్తవ్యమన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్‌ను గ్రామస్తులు అభినందించారు.

కోర్టు ఉద్యోగి ఆత్మహత్య

గణపురం, జూలై 11 : కోర్టు ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో గురువా రం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భూ పాలపల్లి సెషన్స్ కోర్ట్‌లో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న వెంకటాపురం మండలం లక్ష్మీదేవిపేటకు చెందిన జాటోత్ రాందన్ నాయక్ (48) ఈనెల 6న మండలపరిధిలోని వీర్లపల్లి గ్రామంలోని అత్తగారి ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అయనను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.

ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలి

రాందన్ నాయక్ ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డి మాండ్ చేశారు. మృతదేహంతో జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టేందుకు వెళ్తుండగా వారిని మం జూనగర్ వెయ్యి క్వార్టర్స్ సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. భూపాలపల్లికి చెందిన కొందరి వేధింపుల కారణంగానే తమ అల్లుడు ఆత్మహత్య చేసుకున్నాడని, కారకులైన వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐ మల్లేశ్ యాదవ్ అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు. మృతుడి మామ నగావత్ బీమానాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

తాడ్వాయి, : భార్యాభర్తల మధ్య జరిగిన గొడవతో మనస్తాపం చెంది మడకం జోగయ్య(36) ఆ త్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని ఊ రట్టం సమీపం బాసగుడెంలో బుధవారం రాత్రి జరిగిం ది. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం.. జోగయ్యకు ఇద్ద రు భార్యలుండగా బుధవారం రాత్రి ముగ్గురి మధ్య డబ్బుల విషయంలో తీవ్ర గొడవ జరిగింది. అనంతరం భార్యలిద్దరూ గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లగా మనస్తాపంతో జోగయ్య ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్రీడాకారుడికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి ఆర్థిక సాయం

ఏటూరునాగారం, జూలై 11 : మండల కేంద్రానికి చెందిన బొమ్మరాజ శివాజీ అంతర్జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కాగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహరావు గురువారం రూ.25వేలు ఆర్థిక సాయం సమకూర్చారు. వీటిని పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, కోచ్ పర్వతాల కుమారస్వామి, స్థానిక నాయకుల చేతుల మీదుగా శివాజీకి అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, తాడూరి రఘు, ఏటూరునాగారం పట్టణ అధ్యక్షుడు ఎండీ ఖాజాపాషా, కాకులమర్రి భాస్కర్, కుమ్మరి చంద్రబాబు, వావిలాల ముత్తయ్య, బాస పుల్లయ్య, జాడి బోజారావు, పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

గణపురం, జూలై 11 : నిరుద్యోగ యువకులకు సింగరేణి యాజమాన్యం ఇస్తున్న ఉచిత ఒల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఏరియా జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పాస్సై, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండి మూడేళ్ల అనుభవం ఉన్న వారు ఎంవీటీసీ కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపులో ప్రభుత్వ నిబంధనలు వర్తిస్తాయన్నారు. శిక్షణ జూలై 15నుంచి ప్రారంభమవుతుందన్నారు.

జిల్లా దవాఖానలో ఎంఆర్ఐ స్కాన్ ఏర్పాటు చేయాలి

కృష్ణ కాలనీ, జూలై 11: జిల్లా కేంద్రంలోని ప్రధాన దవాఖానలో ఎమ్ఆర్ఐ, సిటీ స్కాన్‌తో పాటు ఇతర స్కానింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ అరవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ రాహుల్ శర్మకు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కానింగ్ పరికరాలు లేకపోవడంతో దవాఖానకు వచ్చిన రోగులు స్కానింగ్ కోసం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తున్నదన్నారు. దీంతో నిరుపేదలపై ఆర్థిక భారం పడుతున్నదని తెలిపారు. కొంతమంది డబ్బులు లేక స్కానింగ్ తీసుకోకుండా వెళ్తున్నారని చెప్పారు. అధికారులు స్పందించి స్కానింగ్ పరికరాలు ఏర్పాటు చేయాలని అరవింద్ డిమాండ్ చేశారు.

పూజలు చేస్తున్న గండ్ర దంపతులు

మహాయజ్ఞంలో గండ్ర దంపతుల పూజలు

భూపాలపల్లి రూరల్, జూలై 11: మున్సిపాలిటీ పరిధి మంజూర్‌నగర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం నుంచి 11 రోజుల పాటు నిర్వహిస్తున్న అష్టముఖ గండభేరుండా లక్ష్మీనరసింహ- సుదర్శన మహా యజ్ఞం మొదటి రోజు వైభవంగా ప్రారంభమైనది. తీర్థ ప్రసాదాల వితరణతో యజ్ఞాన్ని వేద పండితులు దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన సతీమణి, బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి పాల్గొని పూజలు నిర్వహించారు.

ధర్నా చేస్తున్న విద్యార్థులు

కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల ధర్నా

ములుగురూరల్, జూలై 11 : ములుగు జిల్లాకేంద్రంలో ఎస్సీ ఎస్ ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటుతో పాటు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ లేకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూడడం సిగ్గుచే